క్లుప్తంగా

చిన్నారి చికిత్సకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని శివరాంనగర్‌కు చెందిన చిలుకూరి శంకరాచారి -స్వాతి దంపతుల కుమార్తె రేణుశ్రీ గుండెకు రంధ్రం పడడంతో కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నారు. శంకరాచారి పేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న నకరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం వారి నివాసంలో చిన్నారి తండ్రికి రూ.20,200 ఆర్థికసాయం అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్ మాట్లాడుతూ 240 మంది కలిసి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ఆపదలో ఉన్న వారికి ఆర్థికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు శ్రీకాంత్, పుట్ట బత్తుల మధు, కృష్ణ మాగంటి రాఘవరావు, అమరేందర్, శ్రీను, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వర జయంతి



నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని సావర్కర్‌నగర్ శ్రీ బసవేశ్వర భవన్‌లో బసవేశ్వరుడి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుడి చిత్రపటానికి వీరశైవ లింగాయత్ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు ఇమ్మడి పరమేష్, అధ్యక్షుడు పొగాకు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ధరిశెట్టి కోటి, కోశాధికారి కర్నె వరప్రసాద్, గౌరవ సలహాదారులు ఉప్పు శేఖర్, దొడ్డ శాంతికుమార్, మామిడి ఈశ్వరయ్య, గుండా కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

కనగల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షాల మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం

కనగల్: మండల కేంద్రానికి చెందిన పగిడిమర్రి రమేష్ కుటుంబం అనారోగ్య బారిన పడడంతో బీజేపీ నాయకుడు ఏటెల్లి సైదులు 50 కేజీల బియ్యంతోపాటు నిత్యావసర వస్తువులకు ఆర్థికసాయం అందజేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బెజవాడ నందగౌడ్, బైరగోని అశోక్‌గౌడ్ తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కనగల్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ దయాల్ ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీలో ప్రతి గ్రూపులో 40 సీట్ల చొప్పున ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల31వ రకు WWW.TSMODELSCHOOLS.COM వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రఘువీర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు

నల్లగొండ టౌన్ : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు, ప్రజలు రఘువీర్‌రెడ్డి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కొండేటి నరేష్‌కుమార్, అల్లంపల్లి కొండన్న, వంటూరు సునిల్‌కుమార్, కమల నరేష్, భాషపాక హరికృష్ణ, శివతేజ, గణేశ్, గోపి, వెంకన్న, అరుణ్, హేమంత్, సురేందర్, రవి, నరేష్ పాల్గొన్నారు,

పీడీఎస్ బియ్యం పట్టివేత

నార్కట్‌పల్లి : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మండలంలోని గోపలాయిపల్లి స్టేజీ వద్ద పోలీసులు పట్టుకున్నారు. నార్కట్‌పల్లి ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. నార్కట్‌పల్లి మండలం గోపలాయిపల్లి స్వాగత ద్వారం వద్ద 65వ ప్రధాన జాతీయ రహదారిపై నల్లగొండ నుంచి చిట్యాల వైపు అక్రమంగా తరలిస్తున్న సుమారు 57 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని తరలిస్తున్న ప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

మర్రిగూడ : ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించి మాట్లాడారు.

రఘువీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నల్లగొండ రూరల్: కంచనపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నల్లగొండలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ నవీన్‌కుమార్‌గౌడ్

- ముమ్మరంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం
- వలు గ్రామాల్లో భారీ ర్యాలీలు

నల్లగొండ రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్లగొండ మండల జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం నల్లగొండ మండలంలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ మెజార్టీ వచ్చే గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మేళ్లదుప్పలపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా ముశంపల్లి ఎంపీటీసీ బీరం స్వాతి కరుణాకర్‌రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. జీకె అన్నారం, దీపకుంట్ల గ్రామాల్లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ సుమన్, మాజీ సర్పంచ్‌లు ఈశ్వర్, భిక్షంగౌడ్, కొప్పు నవీన్‌గౌడ్, ఎల్లయ్య, సోములు, నర్సింహ, అశ్విని, సైదులు, కోమటిరెడ్డి అనంత రెడ్డి, జయమ్మ, ఎరుకల సరిత, ఆలకుంట్ల రాజు, సతీష్, వెంకన్న, బ్రహ్మానందరెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

తులసీనగర్‌లో ప్రచారం

నల్లగొండ: ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం 30వ వార్డు కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, తులసీనగర్, ఇస్లాంపుర, సిక్కువాడలో ఇంటింటి ప్రచారం చేశారు. నేలపట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్ గెలుపు కోరుతూ పూజలు

రామగిరి(నల్లగొండ): రఘువీర్‌రెడ్డి ఎంపీగా గెలవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాధవి శుక్రవారం పానగల్లు పచ్చల సోమేశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం పానగల్లులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాపల యాదయ్య, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

కనగల్ : రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామంలో మాజీ జెడ్పీటీసీ మందడి రాంచంద్రారెడ్డి ప్రచారం నిర్వహించారు. కట్ట కోటిరెడ్డి, గాని నరేష్, గోగు శేఖర్, శ్రవణ్, దుర్గయ్య, సైదులు, తిరుమల, నాగార్జున, దేవేంద్రచారి, సింగం నరేందర్ పాల్గొన్నారు.



నల్లగొండలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

నల్లగొండ టౌన్ : ఇండియా కూటమి బలపరిచిన నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి కోరారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని బస్టాండ్, సతీష్‌నగర్, గొల్లగూడ ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో విశ్వనాథుల లెనిన్, ఎస్‌కె మదార్, ఎండీ యూసూఫ్, సుజాత, కౌసల్య, వీరయ్య, కోటేష్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్



గట్టుప్పల్‌లో మాట్లాడుతున్న క్యామ మల్లేష్

చండూరు(గట్టుప్పల్) : తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు.శుక్రవారం రాత్రి గట్టుప్పల్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ గొల్ల కుర్మలకు, మత్స్యకారులకు, రైతులకు రైతు బంధు, పింఛన్లను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. బండారు చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి రెడ్డి, వెంకట్‌నారాయణగౌడ్, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్, చెరుపల్లి భాస్కర్, పున్న కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు ఓటు వేయాలని కోరుతూ శుక్రవారం నార్కట్‌పల్లిలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో దోసపాటి వేణు, దుబ్బాక శ్రీధర్, యాదగిరి, నరేష్, మహేష్, శ్రవణ్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

చిట్యాల: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెద్ద బోయిన సత్తయ్యయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కల్లూరి లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ మెండె సైదులు, పొన్నం లక్ష్మయ్యగౌడ్, జనగాం నర్సింహగౌడ్, కల్లూరి మల్లారెడ్డి, బోగరి నర్సింహ, ఆవుల ఆంజనేయులు, పోకల రాములు, ఆగు అశోక్, కూనూరు శంకర్, బొలుగురు సైదులు, ఆవుల ఆనంద్, జిట్ట కృష్ణ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ తరాల బలరాములు శుక్రవారం కట్టంగూర్‌లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చెవుగోని జనార్దన్, పోగుల నర్సింహ, అంతటి గణేశ్, బాల సైదులు, ఐతగోని సైదులు, అంతటి అంజయ్య, రెడ్డిపల్లి మనోహర్, యాదయ్య పాల్గొన్నారు.

క్యామ మల్లేష్ ప్రజల మనిషి

మర్రిగూడ : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడని ఆయన కూతురు క్యామ ఆరోహిని అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు.

'కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి'

చండూరు: చేనేత కుటుంబాలను అవహేళన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. థ్రిఫ్ట్ ఫండ్,. చేనేత మిత్ర, 60 ఏళ్లు దాటిన కార్మికులకు జీవిత బీమా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, ఎంపీటీసీ చెరిపల్లి భాస్కర్, పున్న కిశోర్, కర్నాటి అబ్బయ్య, మోదుగు శంకర్‌రెడ్డి, కర్నాటి వెంకటేశం, జలాలుద్దీన్, పెదగాని శ్రీను, నారని జగన్, నేలంటి వెంకటేశం, పున్న ఆనంద్, చంద్రశేఖర్, ఒర్సు శ్రీను, రాజు, నగేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చేనేత పథకాలు కొనసాగుతాయి



గట్టుప్పల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చండూరు(గట్టుపల్) : చేనేత మిత్ర కింద జియో ట్యాకింగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి నెలకు రూ.3 వేల లబ్ధి, నెలకు రూ.4వేల లబ్ధి చేకూరే థ్రిఫ్ట్ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని డీసీసీ ఉపాధ్యక్షుడు దండు యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం తెలిపారు. మాజీ జెడ్పీటీసీ నామని గోపాల్‌తో కలిసి గట్టుప్పల మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నకు భరోసా అనే కొత్త పాలసీ తెస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. 350 కోట్ల అంచనా వ్యయంతో మరమగ్గాల ఆధునీకరణ జరగబోతుందన్నారు. పూటకో పార్టీ మార్చే వ్యక్తులు కాంగ్రెస్ పార్టీపై అబాండాలు వేసేందుకు కుట్ర పన్నుతున్నారని ప్రజలు నమ్మకూడదని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సామల యాదయ్య, భీమగాని మల్లేశం, బండారు అంజయ్య, మోదుగు నాగిరెడ్డి, చెరిపల్లి సత్యనారాయణ, నామని బుచ్చయ్య, ఇడం వెంకటేశం, కొంగరి కోటయ్య, పగిళ్ల శంకరయ్య, చెరిపల్లి ఆంజనేయులు, కర్నాటి లింగయ్య, బాణావత్ రాజు,పగిళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'చామల'ను గెలిపించాలి

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చామల మహేందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, బొడ్డు నగేశ్, వేముల కిరణ్, కంది సైదులు, కల్లూరి సైదులు, అన్నెబోయిన అనిల్, మహేశ్, నాగరాజు, రామకృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం, కొట్టాల, బట్లపల్లి, లెంకలపల్లి, సరంపేట గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, వర్కాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సైదిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ 12వ వార్డులో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమలంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యం

- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

శాలిగౌరారం: దేశంలో ప్రజా సంక్షేమ పాలన బీజేపీతోనే సాధ్యమవుతుందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ దోపిడీ పార్టీ అని.. అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను అధికారం నుంచి దూరం చేసి తగిన గుణపాఠం చెప్పారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారన్నారు. మోదీ నేతృత్వంలో బీజేపీ మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ప్రజలు బీజేపీకి ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కడియం రామచంద్రయ్య, కాప రవి, మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్, గోదల సురేశ్‌రెడ్డి, కొండేటి వేణుగోపాల్‌రెడ్డి, గిరగాని యాదగిరి, షేక్ సయ్యద్, అల్లె రాములు, తోట వినోద్, బండారు లక్ష్మయ్య, నిమ్మల సురేశ్, అంజయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: భువనగిరి నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి శుక్రవారం చిట్యాల పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్‌గౌడ్, మేడి శంకర్, ఎరసాని గోపాల్, చికిలంమెట్ల అశోక్, డి.నాగరాజు, తండ నవీన్ పాల్గొన్నారు.



శాలిగౌరారం : కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

ఇంటింటికీ బీజేపీ ప్రచారం

కట్టంగూర్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని ఈదులూరు, పందెనపల్లి, పరడ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జ్ బోడ సునిల్, జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్, మాచర్ల శ్రీను, మాచర్ల శివమణి, ఎర్ర వంశీ, గద్దపాటి పార్వతమ్మ, సుగుణమ్మ, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించండి



మునుగోడు: మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నల్లగొండ టౌన్ : ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రజా సమస్యలను విస్మరించిందన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. ఇండియా కూటమి అభ్యర్థి అయిన రఘువీర్ రెడ్డి చేయి గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మునుగోడులో..

మునుగోడు: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లువేసి బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడులో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించకపోగా అవినీతిని పెంచి పోషిస్తోందన్నారు. దేశ సంపదను కార్పొరేటు శక్తులకు అప్పగించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆర్.అంజచారి, గుర్జ రామచంద్రం, జి.గాలయ్య, ఎం. రామలింగం, బి.నర్సింహ, టి.వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, ఎస్.సతీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాల కోసం ఎమ్మెల్సీగా గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న

రామగిరి(నల్లగొండ): భవిష్యత్ తరాల కోసం తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని తీన్మార్ మల్లన్న అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతినిధుల ఎన్నిక తర్వాత రైట్ టు రీ కాల్ అవకాశం ప్రజలకు ఉండాలన్నారు. ప్రత్యర్థులను బేరీజు వేసుకుని భవిష్యత్ తరాలకు ఎవరు అవసరమో వారినే ఎన్నుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, తడకమల్ల కిరణ్‌కుమార్, నాంపల్లి నరసింహ, కంచనపల్లి జవహర్‌లాల్, ఆదిరెడ్డి, నేతి రఘుపతి, రంజిత్‌కుమార్, కట్టెల శివ, కామేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నల్లగొండ టౌన్ : ఈ నెల 27న జరుగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మున్నూరుకాపు కులబంధువు అయిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్నూరు కాపు మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగులంచి స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మల్లన్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు.

ఘనంగా సుదర్శన హోమం

నార్కట్‌పల్లి : మండలంలోని గోపలాయిపల్లి ఆలయంలో శుక్రవారం కారంపూడి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సుదర్శన హోమం నిర్వహించారు. దేవస్థాన అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి -రాజేశ్వరి దంపతులు హోమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

చేనేత వస్త్రాలపై జీఎస్టీ ఎత్తివేస్తాం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: చేనేత వస్త్రాలపై జీఎస్టీని ఎత్తివేస్తామని కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా చేనేత కార్మికుల అభివృద్ధికి కృషి చేసిందని, అందుకు నిదర్శనం 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రైతు రుణమాఫీతో పాటు చేనేత కార్మికుల రుణమాఫీ చేశారని చెప్పారు. చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించి ప్రతి కార్మికుడికి కనీసం రూ.20వేల ఆదాయం వచ్చేలా కృషిచేస్తానన్నారు. అంతే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న త్రిఫ్ట్ పథకంతో నూతనంగా మరికొని పథకాలు అమలుచేసి కార్మికుల ఆకలి తీరుస్తామన్నారు. పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోశిక యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి పద్మశాలీలు పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తున్నారని చెప్పారు. సమావేశంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారబోయిన రవిముదిరాజ్, సంధ్యారెడ్డి, జక్కలి ఐలయ్య యాదవ్, భీమనపల్లి సైదులు, పోలగొని సత్యం తదితరులు పాల్గొన్నారు.



మునుగోడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పలివెల, కొరటికల్, చొల్లేడు, చీకటిమామిడి, సింగారం గ్రామాలకు చెందిన దాదాపు 500 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కై లాస్ నేత, నారబోయిన రవిముదిరాజ్, పోలగోని సత్తయ్య, భీమనపల్లి సైదులు, చెరుపల్లి వెంకన్న, మందుల బీరప్ప, జాల వెంకన్న, బూడిద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నారెగూడెం మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

కట్టంగూర్ : మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం మునుగోడులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా నారెగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ కురిమిల్ల పూలమ్మతోపాటు 200 మంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, మాద లింగస్వామి, కురిమిల్ల మల్లేష్, ఎర్రమాద శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి, పర్వతం అంజయ్య, సుక్క నాగరాజు, కట్ట మైసయ్య, పులిగిల్ల సైదులు, నాగరాజు, సతీష్, ఎస్‌కే సయ్యద్, సుధాకర్‌రెడ్డి, ఆకుల సైదులు, నర్సింహ, శంకరయ్య, పరుశయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి



నారగోని నాగయ్య

రామగిరి(నల్లగొండ) : ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ రైతు మృతి చెందాడు. ఈ ఘటన తిప్పర్తి మండలంలోని చిన్న సూరారంలో గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నారగోని నాగయ్య (37) తన ఎకరంనర భూమితో పాటు మరో 3ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ సంవత్సరం బోర్లు సరిగా పోయక వరిపొలం ఎండిపోయింది. దీంతో మరో బోరు వేసినా నీరు రాక పంట దిగుబడి లేక ఆర్థికంగా నష్టపోయాడు. దీనికి తోడు ఇంటి నిర్మాణం కోసం రూ.20లక్షల అప్పు చేశాడు. ఈ అప్పుల బాధ భరించలేక గురువారం సాయంత్రం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన భార్య సురాంభ స్థానికుల సహాయంతో నకిరేకల్‌లోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో నాగయ్య చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అప్పుల బాధ భరించలేకనే తన భర్త ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య సురాంభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఎస్.రామ్మూర్తి తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మర్రిగూడ : మండల పరిధిలోని ఖుదాబాక్షపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అనంతరాజుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జటావత్ శ్రీను, జటావత్ పాండు, జటావత్ లచ్చా, నేనావత్ రాములు, నేనావత్ దూద్యా, ఉదావత్ బిక్కు, నేనావత్ రెడ్యాలు ఉన్నారు.

అవకాశవాదులకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



చిట్యాల: మాట్లాడుతున్న బీఎస్పీ అభ్యర్థి ఐతరాజు అంబేద్కర్

చిట్యాల: డబ్బు మూటలు, కులాలు, మతాలు అడ్డుపెట్టుకుని ఓట్లకోసం వచ్చే అవకాశవాదులకు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని భువనగిరి నియోజకవర్గ బీఎస్పీ ఎంపీ అభ్యర్థి ఐతరాజు అంబేద్కర్ కోరారు. శుక్రవారం చిట్యాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేద వర్గానికి చెందిన తనను గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని తెలిపారు. ఆయనవెంట బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మేడి ప్రియదర్శిని, జిల్లా అధ్యక్షుడు ఏర్పుల రాజారావు, నియోజకవర్గ అధ్యక్షుడు గూని రాజు, పావిరాల నర్సింహ, ఎడ్ల విజయ్, మునుగోటి సత్తయ్య, చెరుకుపల్లి శాంతికుమార్, అవిరెడ్డి ప్రశాంత్, గ్యార మారయ్య తదితరులు ఉన్నారు.

పీవీ రావుకు ఘన నివాళి

నల్లగొండ టౌన్ : మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీరావు 73వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మధుబాబు, రొయ్య కిరణ్, లకుమాల లింగయ్య, చింతమల్ల పాండురంగయ్య, జంగయ్య, కాశమ్మ, నరేష్, సృజన పాల్గొన్నారు.